జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పట్ల హర్షం

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంపై పలాస కాశీబుగ్గ ప్రెస్‌క్లబ్ సభ్యులు (ప్రింట్ మీడియా) హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం కాశీబుగ్గ వైఎస్ఆర్ స్కేర్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ నాయకులు డి.మహారణ, జగదీష్, రాము, అశోక్‌లు మాట్లాడుతూ జర్నలిస్టు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు నాని, వంకల రాజారావు, తిరుమల, నారాయణరావు, శ్రీను, బమ్మిడి చలపతి, శోభన్, భాస్కరరావు, చలపతి, డి.రాజగోపాల్, ఆనంద్, కోడ పాపారావు, ఎస్.రమేష్‌రవిలు పాల్గొన్నారు.

టిప్పర్ బోల్తా

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం సున్నా పెల్లి నౌపడ రహదారి మధ్యలో గల తంపర వద్ద ఉన్న బ్రిడ్జిపై నుంచి టిప్పర్ బోల్తా పడింది. మెటీరియల్ తీసుకువెళ్తున్న టిప్పర్ బోల్తా పడింది ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ఉందని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం హనుమంతు నాయుడుపేట, హేమాలపేట పంచాయతీలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి డిపో పరిధిలో గల ప్రయాణీకుల కొరకు శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి 12.00ల వరకూ డయల్ యువర్ డియం కార్యక్రమం డిపో మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ప్రయాణీకులు తమ సమస్యలను, సలహాలు/సూచనలు ఫోన్ నం 9959225611కు ఫోన్‌చేసి తెలియజేయ వచ్చునని ఈ అవకాశాన్ని ప్రయాణీకులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

పలాస : పలాస ఆర్టీసీ డిపో పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ అచ్యుత రావు తెలిపారు. ప్రయాణికుల సమస్యలు, బస్సుల రాకపోకలు, సలహాలు సూచనలు తదితర సమస్యలపై 9959225610 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

మండల గ్రిగ్స్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-టెక్కలి: మండల గ్రిగ్స్ పోటీలను స్థానిక డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో ఉన్న మినీ స్టేడియంలో గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మండల విద్యాశాఖ అధికారులు దల్లి తులసి రావు,దాసుపురం చిన్న రావు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రోనంకి శ్రీనివాస్,టెక్కలి మండలం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు సుమారుగా మొదటి రోజు కార్యక్రమానికి 450 మంది బాల బాలికలు, సీనియర్ కబడ్డీ బాలికలు బాలురు,వాలీబాల్ సీనియర్ బాలురు బాలికలు, జూనియర్ బాలురు బాలికలు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని టెక్కలి నియోజవర్గం ఇన్చార్జ్ బాదాన నారాయణరావు, టెక్కలి మండలం ఎంఎస్ఓ కెకె రామిరెడ్డి, జగ్గమ్మ, సూర్యం, లక్ష్మణరావు, వెంకటరమణ, శ్యామల రావు, నీలకంఠేశ్వరరావు, ఢిల్లేశ్వరి, అలివేణి, దివ్యవాణి, గిరి, శ్యాము, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రధాని మోడి నిర్ణయం అనైతికమైనది

ఏఐసీడబ్ల్యుఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు వాసుదేవరావు

విశాలాంధ్ర-పలాస : నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్ పంపాలనే ప్రధాన మంత్రి మోడి నిర్ణయం అనైతికమైనదని, వినాశకరమైదని ఎఐసిడబ్ల్యుఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు వాసుదేవరావు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్ బిల్డర్స్ అసోసియేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే నవంబరు 10న దేశవ్యాప్తంగా నిరసన తెలియజేస్తామని ప్రకటించారు. దేశం నుంచి 50వేల నుంచి 90వేల వరకు నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్ పంపించాలని మోడి తప్పుడు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్‌లో ఉపాధి పొందుతున్న పాలస్తీనా నిర్మాణ రంగ కార్మికుల పొట్టలు కొట్టేందుకే ఇజ్రాయిల్ పన్నిన కుతంత్రాలకు ప్రధాని మోడి వంత పాడడం, వెంటనే మానుకోవాలని సూచించారు. పాలస్తీన కార్మికులతోనే భారత కార్మిక వర్గం ఉంటుందని, పాలస్తీనాలో పసిపిల్లలు, మహిళలు, పౌరువులపై దారుణంగా హత్యాకాండ కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ చర్యలను మోడి సమర్థించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పాలస్తీనా ప్రజలకు అన్ని రకాలుగా ప్రధాని మోడి అండగా నిలబడాలని కోరారు. ఆ దేశ పౌరులకు, పిల్లలకు ఆహారం, మందులు, పాలు రొట్టె, నీరు అందకుండా ఇజ్రాయిల్ చేస్తున్న దిగ్బంద చర్యలు వెంటనే విరమించుకోవాలని, పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట గ్రామ సమీపంలో కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వెళ్ళే రహదారిలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాధంలో చీపుర్లపాడు గ్రామానికి చెందిన లింగుడు సూర్యనారాయణ (37) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సూర్యానారాయణ సంతబొమ్మాళి మండలం వడ్డివాడలో ఇటీవల మృతుడు అమ్మమ్మ మృతి చెందింది. అమె దినకార్యం కోసం చీపుర్లపాడు నుంచి కూరగాయలు కొనుగోలుచేసి తన సొంత ఆటోలో తన భార్య త్రివేణి, కుమార్తె నిత్యశ్రీలతో కలిసి వడ్డివాడ వెలుతుండగా దుర్గంపేట గ్రామ సమీపంలో రోడ్డుకు ఉన్న గుంతలు తప్పించబోయి ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సూర్యానారాయణకు స్థానిక సామాజిక అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. కాగా ఆటోలో మృతుడుతో ప్రయాణిస్తున్న భార్య, కుమార్తెకు ఎలాంటి గాయాలు కాలేదు. మృతుడు భార్య త్రివేణి ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ షేక్ మహ్మద్‌అలీ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై సమావేశం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ప్రతి పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శి మరుగుదొడ్ల కోసం గ్రామ సభ నిర్వహించాలని అన్నారు.మరుగు దొడ్ల కోసం అవగాహన కల్పిస్తూ కొత్త నిర్మాణాల కోసం దరఖాస్తుల స్వీకరించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులు పంచాయితీ కార్యదర్శి , ఇంజనీరింగ్ అసిస్టెంట్ పరిశీలన చేసి గ్రామ సభ తీర్మాణం చేసి మండలాభివృద్ధి అధికారికి అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి,మండల కార్యదర్శిలు,ఎం ఆర్ సి సల్ల జీవన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడాకారిణులకు అభినందన

విశాలాంధ్ర-కాశీబుగ్గ : నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఇటీవల నెల్లూరు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన క్రీడల్లో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల శ్రీవిద్యావాహిని జూనియర్ కళాశాలలో ప్రధమ సంవత్సరం చదువుతున్న శిష్టి ప్రియమణి, జామి జోత్స్నలకు 19ఏళ్ల బాలికల విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకొని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా గురువారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు, ఎ.వో పైల మన్మధరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబులతో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తిరుమలరావు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహద పడతాయని, క్రీడల్లో ప్రతిభ చూపితే పుట్టి ప్రాంతానికి, చదువుతున్న కళాశాలకు కీర్తిప్రతిష్టలు తెచ్చి పెడతాయని అన్నారు. జాతీయ స్థాయిలో కాశీబుగ్గకు మంచి పేరు తీసుకు వచ్చినందుకు అభినందించారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి రజిని అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ హాజరై మాట్లాడుతూ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న మన మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపాలని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు వారి గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వాటిని విని క్లుప్తంగా స్పందిస్తూ సంబంధిత అధికారుచే చర్చించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కొరకు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి తగు ఆదేశాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి.దుర్గారావు, మండల ఎంపీడీఓ ఆర్.వి రమణమూర్తి, మండల తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఈవోపీఆర్‌డీ ప్రభాకరరావు, మండల సీఎస్‌డీటీ, మండల ఏవో ధనుంజయరావు, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు(బుజ్జి), మైలపల్లి కామరాజు, మండల జే.సి.యస్ ఇంచార్జ్ చిల్ల వెంకట్ రెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షులు రెడ్డి విశ్వేశరరావు,మండల ఎంపీటీసీలు సంఘం అధ్యక్షులు మహంతి చినరామునాయుడు, ఎఫ్ఎస్ సీఎస్ అధ్యక్షులు కిల్లారి రమణ, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది, మండల వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపనతో పురుగు మందు తాగిన తల్లీ, కూతుళ్లు...

- తల్లి సుజాత మృతి కూతుళ్లు పరిస్థితి విషమం
- అక్కుల పేటలో కలవర పరిచిన ఘటన

విశాలాంధ్ర-ఆమదాలవలస: అత్తింటి వేధింపులు తాళలేక తల్లి కూతుళ్లు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘట నలో శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తల్లి సుజాత (38) మృతి చెందారు. ఇరువురు కూతుళ్ల ఐసియు లో చికిత్స పొందుతున్నారు. మౌని క, మేఘన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు ధృవీకరిస్తున్నారు. మండలంలోని జగ్గు శాస్త్రి పేట శ్రీనివాసరావు అత్తవారి గ్రామం కావడంతో బంధువులు అక్కడికి చేరుకొని ఆవేదన చెందారు. 15 ఏళ్ల క్రిందట వివాహం జరిగిందని ఆ సమయంలో ఇస్తామనుకున్న 20 సెంట్లు భూమిని ఇవ్వలేదన్న నెపంతో వేధించేవారని మృతురాలు బంధువులు తెలిపారు. ఇదిలా ఉండగా అదనపు కట్నంతో పాటు భూములు తేవా లని భర్త శ్రీనివాసరావు మామ మరిది నిత్యం వేధిస్తుండేవారిని వారి వేధింపులు తాళలేక పేడాడ సుజాత వారి కుమార్తెలిద్దరూ ఆది వారం రాత్రి పురుగుల మందు తాగారు. విషయం గ్రహించిన స్థానికులు 108 సహాయంతో శ్రీకాకుళం రూమ్స్ కి తరలించారు అక్కడ చికిత్స పొందు శ్రీనివాసరావు భార్య సుజాత మృతి చెందింది. అత్తింటి వారే పురుగుల మందు పట్టించారని మృతురాలి బంధువులు ఆరో పిస్తున్నారు. కుటుంబ సభ్యులు పురుగుల మందు తాగా రన్న వార్త అక్కుల పేట గ్రామం లో అర క్షణంలో వ్యాప్తి చెందింది. సుజాత మృతి వార్తతో అక్కుల పేట గ్రామంలో విషా ద చాయిలు అలుము కున్నాయి. మృతురా లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పేడాడ శ్రీనివాసరావు, తండ్రి వెంకట్ రావు, మరిది శ్యామల రావులపై ఆముదాల వలస పోలీ సులు కేసు నమోదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా ముగ్గురు పైన కేసు నమోదు చేశామని నింది తులను అదుపులోకి తీసుకొని దర్యా ప్తు నిర్వహిస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం నగరికటకం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, జేసీ ఎం నవీన్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

ఉద్దాన ఆరోగ్య పరిరక్షణ నాయకులు ఓంకార్

విశాలాంధ్ర-పలాస : దశాబ్దాలుగా ఉద్దాన ప్రాంతంలో అనేకమంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతూ మృత్యువును కౌగిలించుకుంటు న్నారని, కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం పాలకులు చూపాలని ఉద్దాన ఆరోగ్య పరిరక్షణ నాయకులు బి.ఓంకార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం కాశీబుగ్గలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాసలో 50 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి నాలుగేళ్లు కావస్తున్నా పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ఎందుకు ప్రారంభం చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో అనేక మంది యువతీయువకులు కిడ్నీ వ్యాధికి బలై పిట్టాల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ జబ్బులతో యువత చనిపోవడం వలన వారి పిల్లలు అనాథలవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి నాణ్యమైన పాఠశాలల్లో పి.జీ వరకు ఉచిత విద్య అందించాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు, భార్యకు కనీసం 5 లక్షల రూపాయలు పరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు. కిడ్నీ మహమ్మరికి మూలాలు కనుగొంటామని చెప్పి నాలుగేళ్లు దాటినా ఇంత వరకు ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారని, ప్రచార ఆర్భాటాలు కాకుండా ఎన్నో ఏళ్ల నుంచి నలుగుతున్న కిడ్నీ వ్యాధికి పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. మృతుల కుటుంబాలను కలిసినప్పుడు వారి ఆవేదన కంట నీరు తెప్పిస్తుందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గ్రామంలో రక్తనమూనాలు సేకరించి సరైన వైద్యసేవలు అందించాలని కోరారు. కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి నెఫ్రాలజిస్టులను పూర్తిస్థాయిలో నియమించాలన్నారు. ఆయనతో పాటు సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, సిపిఎం నాయకులు గణపతి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిల వినోద్‌లు పాల్గొన్నారు.

ప్రజాధనంతో పార్టీ కార్యకలాపాలా..!

- వైసిపి ఏముఖంతో ప్రజల ముందుకు వస్తున్నారు...
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రజాధనంతో వైసిపి పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తుందని, వై నీడ్ జగనన్న పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, కనుగులు వలస సర్పంచ్ నూకరాజు విమర్శించారు. గురువారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఏం చేశారని అభివృద్ధిలో ఏం సాధించారని ఈ గ్రామ సభలో నిర్వ హిస్తున్నారని నిర్వహిస్తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సంస్థలను వ్యవస్థలను పూర్తిగా సర్వనాశనం చేశారని ఏ ముఖం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారో చెప్పాలని నిలదీశారు. నవర త్నాలు పేరిట నవ మోసాలు చేసి కరెంటు చార్జీలు, మద్యం ధరలు నిత్యవసర సరుకు లపై ధరలు పెంచి ప్రజలను, కుటుంబాల నుంచి కోట్ల రూపాయలు దోసుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు అన్ని సంక్షేమ కార్య క్రమాలతోపాటు అభివృద్ధి పనులు చేశామని చెప్పుకుంటున్న మీరు ప్రజల ముందుకు వచ్చేందుకు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని నిలదీశారు. కళ్ళముందు కనిపి స్తున్న శ్రీకాకుళం ఆముదాలవలస రహదారి నేతలకు కనిపించడం లేదా అని విమ ర్శించారు. అభివృద్ధి అంటే చంద్ర బాబు నాయుడు అనే అభివృద్ధికి బ్రాండ్ అంబా సిడర్ అని చేశారు. అక్రమ కేసులు తో చంద్రబాబును నిర్బంధించేందుకు యత్నిం చిన వైసీపీకి ప్రజా విలువ చంద్రబాబుకు మద్దతు పలకడంతో వైసీపీకి వెన్నులో ఉనుకు పుట్టిందని అన్నారు. రైతులను ఆదుకోవడంలో వైసీపి మోసపూరిత విధానాల అవలంబించిందని తెలిపారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే అధికారులు పాలకులు శోధించురని విమర్శించారు. కాలవల్లో కనీసం గుర్రపు డెక్క తొలగించకుండా పంట నష్టా లకు వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించి నియో జకవర్గంలోని నాలుగు మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ తెలిపారు. నగరంలోని సింహద్వారం సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో మెడికవర్ సంస్థ అందించిన దీపావళి బహుమతులను సిబ్బందికి డాక్టర్ దానేటి శ్రీధర్ గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సవాలతో జరు పు కోవాలని కోరారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తూనే ఉంటుందని, ఏ కాలంలోనైనా ఎప్పటికైనా చెడుకు తావు ఉండదని, మంచి చేసే వారికి దైవం కూడా సహకరిస్తుందని, ప్రతీ ఒక్కరు మంచిని కోరుకోవాలని అన్నారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని.. చిన్న పిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీనారాయణుని అనుగ్రహంతో అందరికీ శుభం చేకూరాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సకల శుభాలు, సంపద, సౌభాగ్యాలు కలిగి ప్రతీ ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని డాక్టర్ దానేటి శ్రీధర్ ఆకాంక్షించారు. అలాగే మెడికవర్ హెచ్‌ఆర్ దిలీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేది చంద్రబాబే

ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జగతి పంచాయతీ పరిధిలో బొన్న పుట్టుగ, గోవిందపుట్టుగ, చిన్న మెలియాపుట్టుగ గ్రామాలలో బాబుకి ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జగతి గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. బాబుకి షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ఎలా సాధ్యమా వివరచారు. ఇంటిలో ఉన్నప్పటికీ మహిళలకు ఏడాదికి సుమారు లక్ష రూపాయల మేర లబ్ధి చేకూరే విధంగా చంద్రబాబునాయుడు ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఆర్థిక పరిస్థితి మార్చేలా పథకాలు అమలు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పి.కృష్ణారావు, బెందాళం రమేష్, సంతోష్ కుమార్ పట్నాయక్,బాసుదేవ రౌలో, భీమా రౌలో, బెందాళం తిరుమలరావు, మణి చంద్ర ప్రకాష్,బెందాళం విజయ్ కృష్ణ,బార్ల చిన్నబాబు, బల్లెడ శ్రీపతి, ఎర్ర బాసు ప్రధాన్ భావన నారాయణ మూర్తి, భావన సీతారామమూర్తి నాయుడు, తమరాల హరినాథ్, పిరియా జోగయ్య, పూడి ప్రవీణ్, బెందాళం శరత్ బాబు, మానేక వెంకట రమణ, కర్రీ లచ్చయ్య, కోర్రయి లక్ష్మి,రొయ్యి భాగ్యశ్రీ, కాళీ, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ద్వేషి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/ క్రైం: మహిళలు పట్ల అసభ్య పదజాలం వాడి కించపరిచిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మంగి క్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రాజీనామా చేయాలని మహిళలు నినాదాలు ర్యాలీ చేపట్టారు. గురువారం ఉదయం శ్రీకాకుళం నగరంలోని సూర్యమహల్ కూడలి వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వద్దకు మహిళలు చేరుకొని బీహార్ ముఖ్యమంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ ర్యాలీ చేశారు. నితీశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని మహిళా మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శురాళ్ళు మంగి లక్ష్మీ రెడ్డి సాధూ రేవతి లు డిమాండు ఈ మేరకు స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధికారప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జీ శవ్వాన ఉమామహేశ్వరి, శవ్వాన వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు పాతిన గడ్డయ్య, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ గురుగుబెల్లి వెంకటరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నాడ సంజీవ రావు, మండల అధ్యక్షులు ఆరంగి తిరుపతిరావు, పూజారి చెల్లయ్య మహిళా నేతలు భాగ్యవతి, సరళ, లక్ష్మీ, కుమారి పొందూరు మండల అధ్యక్షులు లోలుగు సింహాచలం, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి పేరూరు శ్రీనివాసరావు, సాధూ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల్లో చైతన్యం తెచ్చే దిశగా ఆసరా అడుగులు వేయాలి : ఎంపీ రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వినియోగదారుల చట్టాల అమలుకు ప్రజల్లో చైతన్యం తీసికిరావలిసిన బాధ్యత స్వంచ్చంద సంస్థలు పై ఉందని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం శ్రీకాకుళం ఎంపీ సధన్‌లో ఆసరా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినియోగదారుల సమాచార కేంద్రాలు ప్రతీ చోటా ఏర్పాటు చేయాలని.. తద్వారా నిత్యం మోసాలకు గురవుతున్న వారికి కొంత ఉపశమనం కలుగుతుందన్నారు.దేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు నడుమ కట్టి పనిచేస్తున్న అతిపెద్ద ఆర్గనైజేషన్ గా ఆసరా సంస్థ లో పనిచేసే వారు ఎక్కువ సంఖ్యలో న్యాయవాదులు,మేధావులు, విద్యావేత్తలు, సామాజిక వేత్తలు ఉండటం ఎంతో గర్వకారణం అన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక మోసాల్లో వినియోగదారుల సేవలు కేసులు ఎక్కువగా నమోధౌతున్నాయని ఇంతకన్నా ఘోరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశంలో ఎక్కువ సంఖ్యలో వ్యవసాయరంగంలో రైతులు మోసాలకు గురవుతున్న సంఘటనలు నిత్యం చూస్తున్నామని వాటి నివారణకు ఆసరా లాంటి సంస్థలు చొరవ చూపాలని ఎంపీ కోరారు. ఈ నెల 24న ఢిల్లీలో జరుగుతున్న ఆసరా సదస్సుకు తప్పనిసరిగా హాజరౌతానని ఎంపీ హామీ ఇచ్చారు.. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆసరా ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, ఎస్. జోగినాయుడు,టీడీపీ నేత పి.ఎం.జె.బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గొండు శంఖర్, స్టార్ వాకర్స్ క్లబ్ కోశాధికారి బి.దేవీప్రసాద్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి పొడుగు గజపతి, డాక్టర్ గంజి ఎజ్రా, న్యాయవాదులు రవి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అనుమతి పత్రాలు తప్పనిసరి : ఏఎస్ఐ

విశాలాంధ్ర-కవిటి: వాహనదారులకు అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండా లని ఏఎస్ఐ ఆర్.కూర్మారావు వాహనదారులకు సూచించారు. ఈమేరకు గురువారం కవిటిలో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలుచేయాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు

విశాలాంధ్ర-పాతపట్నం: ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా అంగన్వాడి సెంటర్లను రేషన్ డిపోలను అలాగే పాతపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి కాంతారావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను స్వయంగా భుజించి రుచి చూశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి కాంతారావు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా నాడు నేడు క్రింద అభివృద్ధి చేసి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. విద్యార్థులకు పెట్టే సాంబార్, పులిహోరలో నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు ఎలా తింటారని సిబ్బంది పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపాలు తలెత్త కుండా చూసుకోవాలన్నారు. స్టోర్ రూం లో సరుకుల నిల్వలను, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న గుడ్లు, చెక్కిల వివరాలు ఆరాతీశారు. ప్రతీ నెల అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టల్స్, రేషన్ డిపోలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, పిఎంఎంవివై జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. సన్యాసిరావు, ఐసిడిఎస్ సిడి పిఓ విమల రాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారధినే ముఖ్యమంత్రిని చేద్దాం..

రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షుడు గురునాథ్ యాధవ్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రజలకు నూటికి నూరు శాతం సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి, సంక్షేమ సారధి వైఎస్. జగన్మోహన్‌రెడ్డినే వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దామని రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు జి.గురునాథ్ యాదవ్ అన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్. జగన్మోహన్‌రెడ్డినే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆయన టెక్కలి నుంచి తిరుమల తిరుపతి వరకు చేపడుతున్న పాదయాత్రను రెండోవరోజు గురువారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయం నుంచి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, కొత్తమ్మతల్లి దేవస్థానం చైర్మన్ బోయిన మాధవిక్రిష్ణారావు ఆద్వర్యంలో ఆయన కొత్తమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఈ పాదయాత్రను చేస్తున్నానని, ఈ యాత్రకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హజరై తనకు మద్దతుగా వచ్చి పాదయాత్రలో పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్న ఆదారణ చూస్తే చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ అవరణలోఉన్న డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాదయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బొడ్డు వెంకటరమణ, గోవిందరావ, రోణంకి ప్రభావతి, రాజపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి పూజలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మరువాడ. పంచాయతీ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాలాధారణ చేసిన స్వాములు ఘనంగా వెంకటేశ్వర స్వామి పూజలు నిర్వహిస్తున్నారు. గత ఏకాదశి సందర్భంగా మాలాధారణ చేసిన స్వాములు, ఈనెల ఏకాదశి రోజు వరకు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, వెంకటేశ్వర స్వామి మాల ధారణ చేసిన గురు స్వామి సూరాడ భీమారావు తెలిపారు. పూజల్లో భాగంగా ఉదయము, రాత్రి సంపూర్ణ పూజ విధానం షోడోపచారాలతో పూజలు, వెంకటేశ్వర స్వామి సహస్రనామ పారాయణం, భజనలు నిరంతరము జరుగుతున్నాయని తెలిపారు. ఆయనతోపాటు పరిసర గ్రామాలకు చెందిన వెంకటేశ్వర స్వామి భక్తులు మాలధారణ చేసిన స్వాములు ఉన్నారు.

న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : విద్యార్థులు న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది, పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా పలాస సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో పలాస పోస్టుమెట్రిక్ వసతి గృహం విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సో, దిశా, నిర్భయ చట్టాలపై వివరించారు. న్యాయవాది పిండి వెంకటరావు మాట్లాడుతూ వినియోగదారుల చట్టం, ప్రామాసరీ నోటు, భూ వివాదాలపై అవగాహన కలిగించారు. అలాగే బి.కె.ఆర్ పట్నాయిక్ మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరువులు గాను, విద్యార్థినీలు సమాజంలో భార్యగా, తల్లిగా, సోదరిలా బాధ్యతలతో ఉన్నారని, వారి భవిష్యత్ పట్ల రాష్ట్ర, దేశ, ప్రపంచ చరిత్రలో హక్కులు, బాధ్యతలు, ప్రాధమిక హక్కులు, లోక్‌అథాలత్‌లు వంటి విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రతి రోజు దినపత్రికలు చదవాలని సూచించారు. కోర్టు సూపరింటెండెంట్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు కొమర దేవరాజు, జి.ప్రభాకర్, కోత రజనీకుమార్, పైల చిట్టిబాబు, వాలంటీర్ల లిగల్ వాలంటీర్ బొంపల్లి సునీల్‌లతో పాటు పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదే...

డ్వామా పీడీ చిట్టిరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రోడ్లుకు ఇరువైపుల, చెరువుగట్లుపై, రైతుల పొలాల్లో నాటే ప్రతి మొక్కను నూరుకు నూరుశాతం బ్రతికించుకోవాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదేనని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి. చిట్టిరాజు అన్నారు. ఆయన గురువారం మండలం కన్నేవలస గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా పంపిణీ చేసి నాటిన మునగ, మామిడి మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడుతూ నాటన ప్రతి మొక్క బతికించే బాధ్యత మీదేనని అందుకు మూడు సంవత్సరాలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందతుందని తద్వారా ఆర్థికతంగా సన్నకారు రైతులు పరిపుష్ఠిత సాధించవచ్చు అన్నారు. అలగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించే విధంగా పనులు గుర్తించి నివేదికలు తయారు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ జీఈ జి. హరిప్రసాద్,టి. రాంబాబు, సాకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఎందుకు కావాలో ప్రజలకు వివరించండి

- మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలో సచివాలయ కన్వీనర్‌లు, గృహసారదులు, గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు అన్నారు. ఆయన గురువారం కోటబొమ్మాళి సచివాలయం-1లో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లుకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంకు సంబందించిన ఇంటింటికి ఇవ్వాల్సిన పత్రాలను అందజేశారు. ప్రతి ఇంటికి ఈ పత్రాలను అందజేసి సంక్షేమ ఫథకాలు గూర్చి వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేఎస్‌సీ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం, తదితర అంశాలను గృహసారదులకు, వాలంటీర్లుకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోయిన క్రిష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ మట్టి రోడ్డుకి తారు రోడ్ వేయరూ... : ఎంపీటీసీ

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోనికొత్తపేట నుంచి గులు మూరు గ్రామానికి సుమారుగా ఒక కిలోమీటర్ మేర మట్టి రోడ్డు పూర్తిగా పాడై పోయి వర్షం పడితే బురద గోతులు మయం తో పూర్తిగా పాడై పోయి వాహనాలు రాకపోకలు కు పాదచారులకు చాలా ఇబ్బంది గా ఉంటుందని ఎంపీటీసీ సభ్యులు బెవర గంగాధర్, ఉప సర్పంచ్ ప్రతినిధి కలమట పాల్గుణ రావు, గ్రామస్తులు విలేకరుల వద్ద గురువారం వెళ్లడించారు. సుమారుగా ఈ మట్టి రోడ్డు వేసి 15 సంత్సరాలు కావస్తుంది అయితే మట్టి రోడ్డు కావడంతో మట్టి వర్షాలకు కరిగి పోతుగోతులు విపరీతంగా బురద మాయంగా తయారు అవుతుందని వారు తెలియ జేశారు, దయచేసి ఈ మట్టి రోడ్డు కు సీసీ రోడ్డు గాని తారు రోడ్ గాని మంజూరు చెయ్యాలని స్థానిక శాసన సభ్యులు రెడ్డి శాంతి కి పత్రికా ముఖంగా వేడుకుంటున్నామని ఈసందర్బంగా తెలియ జేశారు. ఎంతో మంది పాత పట్నంకు ఎమ్మెల్యేలు అయ్యారు గాని మా మట్టి రోడ్డు కు తారురోడ్డు గా మార్చ లేక పోయారని,, మా ఎమ్మెల్యే రెడ్డి శాంతి ద్వారానే ఈ పని సాధ్యమని వారు ఈ సందర్బంగా వెల్లడించారు.

పాత మేఘవరంలో భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీ, పాత మేఘవరం గ్రామంలో గురువారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పరపటి. రాజ శేఖర్ రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు సూరాడ రాయుడు ధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టి, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎల్ఎన్‌పేటలో పలు పరామర్శలలో సిరిపురం తేజేశ్వరరావు

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని వాడవలస గ్రామానికి చెందిన చెట్టు భాస్కరరావు ఇటీవల పాము కాటుకు గురై గాయపడిన విషయం తెలుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనీయర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ముంగెన్నపాడు గ్రామానికి చెందిన మక్క రమణమూర్తి భార్య కీ॥శేలు మక్క ప్రభావతి గర్భప్రసవం తీవ్ర రక్తస్రావంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

సీతయ్య ఫౌండేషన్‌కు గ్యాస్ కనెక్షన్లను ఆర్‌డిఓ అందజేత

విశాలాంధ్ర-సోంపేట : అనాధలకు, వృద్ధులకు నిత్యాన్నదాన సేవలతో ఆశ్రయం కల్పిస్తున్న సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంకు ఇప్పటి వరకు లేనటువంటి గ్యాస్ కనెక్షన్ సమస్యను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్‌కు అభ్యర్థించగా వృద్ధాశ్రమ వాసుల వినతిని పెద్ద మనసు చేసి 8 గ్యాస్ సిలెండర్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసుల విజ్ఞప్తి మేరకు గురువారం పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్, అధికారులు స్వహస్తాలతో 8 గ్యాస్ సిలెండర్లును మరియు అధికార పత్రాలను వృద్ధాశ్రమ నిర్వాహకులకు అందజేశారు. గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి సహాయ పడిన కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్‌కు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా సివిల్ సప్లయర్స్ అధికారి వెంకటరమణ, పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్, కంచిలి తహశీల్దార్ హైమావతి, ఆర్ఐ అపర్ణ, సిసి జీవన్‌కుమార్‌లకు సీతయ్య ఫౌండేషన్ మరియు సహచర సభ్యులు తరపున నిర్వాహకులు గుల్ల రమేష్, గుల్ల మోహన్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వాలంటరీ నియామక పత్రం అందజేత

విశాలాంధ్ర-జలుమూరు : నరసన్నపేట పార్టీ కార్యాలయంలో సారవకోట మండలం కూర్మనాధపురం పంచాయతీ, బంజీరుపేట గ్రామ వాలంటీర్ నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అందజేశారు. ఆయనతోపాటు రోణంకి ప్రభావతి, మండల పార్టీ అధ్యక్షులు నక్క తులసీదాస్, సచివాలయ కన్వీనర్ గద్దిబోయిన గోవిందరావు తదితరులున్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ధరలు తగ్గుతాయి

టీడీపీ సీనియర్ నాయకుడు గొండు లక్ష్మణరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పెరిగిన ధరలు తగ్గుతాయని దీంతో పేదల కష్టాలు తీరుతాయని లేకుంటే కష్టాలు మరింత పెరుగుతాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు అన్నారు. టిడిపి రాష్ట్ర అద్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి గురువారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొన్నాన అప్పన్న, నేతింటి జగన్నాధరావు, నేతింటి అప్పన్న, పొన్నాన రమణ, రోణంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కోటబొమ్మాళి మేజరు పంచాయతీ వైశ్యల వీధిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరావు, పెద్దబమ్మిడి, హరిశ్చంద్రపురం, సరియాపల్లి, తిలారు గ్రామాల్లో టిడిపి నాయకులు తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, హనుమంతు అప్పలరాజు, భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరాడ పెద్ద గోవిందా, ఎస్. రాంకుమార్, చిన్న గోవిందా, దేవాది సింహాద్రి, కమ్మకట్టు అప్పలరాజు రెడ్డి, తంగుడు సునీల్, పట్నాయక్ ఆను, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరం : పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించాలని, వారి భవిష్యత్ ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో పలాస మండల స్థాయి గ్రిగ్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవన యానానికి కావాల్సిన ఆరోగ్యం క్రీడల ద్వారా సమకూర్చుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడలు పట్ల శ్రద్ద చూపాలని కోరారు. క్రీడాపోటీల ద్వారా అందరిలో స్నేహ భావం పెరిగి వసుదైక కుటుంబ నిర్మాణ కర్తలు కావాలని అన్నారు. క్రీడలకు హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో పలాస, వజ్రపు కొత్తూరు మండలాల విద్యాశాఖాధికారులు డి.దశరది, సి.హెచ్.సత్యం, మల్లా భద్రయ్య, బద్రి గోపాల్, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు టి.చిట్టి బాబు, సమన్వయ కర్త పి.తవిటయ్య, మండల క్రీడల సమన్వయకర్త సి.హెచ్.పద్మలోచన, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. క్రీడలకు న్యాయనిర్ణితులుగా ఎస్.రామారావు, ఎస్.చంద్ర శేఖర్, వి.గజేంద్రరావు, ఎస్.విజయ్, జి.జె.జె.రావు, సంతోషిలు హాజరయ్యారు.

జోన్‌కు ఎంపికైన జట్లు:- సీనియర్ వాలిబాల్ బాలుర విభాగంలో పలాస, రంగోయి, బాలికల విభాగంలో పలాస, రెంటికోట, జూనియర్ బాలుర విభాగంలో పలాస, రంగోయి, సీనియర్, జూనియర్స్ ఖోఖో విభాగంలో బాలురు పలాస, బ్రాహ్మణతర్లా, బాలికల విభాగంలో ఎం.జె.పి పలాస, చినబాడాం, జూనియర్ బాలుర విభాగంలో పలాస, బ్రాహ్మణతర్లా, బాలికల విభాగంలో జి.హెచ్.ఎస్ పలాస, ఎం.జె.పి పలాస క్రీడాకారులు ఎంపికయ్యారని సమన్వయకర్త తవిటయ్య తెలిపారు.

పథకాలలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తాం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేసి న్యాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం వద్ద గురువారం జరిగిన సీఎం జగన్ వై ఎపి నీడ్ జగన్ అగైన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికీ 53 నెలలు గడుస్తున్న నేపథ్యంలో మండలములో జగనన్న అమ్మఒడి, విద్యదీవెన, వసతిదీవెన, రైతుభరోసా, ఉచిత పంటల బీమా పథకం, పెన్షన్ కానుక, చేయూత, ఆసరా, ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర, ఆరోగ్య ఆసరా, చేదోడు, తోడు, వైట్ కార్డు హెూల్డర్లకు కోవిడ్ టైంలో ప్రత్యేక సహకారం, తదితర ప్రత్యక్షంగా పరోక్షంగా 33 రకాలుగా ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ఆదుకొని 21 కోట్ల 32 లక్షల 33 వేల రూపాయల సహకారాన్ని అందించారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న సచివాలయ వ్యవస్థ రూపొందించి, బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఎక్కడ ఎటువంటి అవినీతి, వివక్షత లేకుండా, సామాజిక న్యాయం పాటించి పేదరిక నిర్మూలన చేపట్టి, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాల్ని జగన్మోహన్ రెడ్డి రూపొందించి అందించారని తెలియజేస్తూనే సీఎం జగన్ వై ఏపీ నీడ్ జగన్ ఎగైన్ అని తెలియజేస్తూ మరల ఆయనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. మన నమ్మకం, మన భవిష్యత్తు, మన భరోసా నువ్వే జగనన్న అంటూ పలు నినాదాలు చేశారు. అనంతరం సాహితీ శ్రీ డిగ్రీ కళాశాల ఆవరణకు ఎదురుగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. సచివాలయం వద్ద జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి జనాలు లేకపోవడంతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి అసహనం వ్యక్తం చేసినట్టుగా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తో పాటు ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, మాజీ మండల అధ్యక్షులు మాడుగుల రామారావు, సచివాలయ కన్వీనర్ జైమిని రావు, యోగి, ఎంపీడీవో చంద్రకుమారి, ఏపిఎం లలిత, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులున్నారు.

పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి

విశాలాంధ్ర-పలాస: భారత వ్యవసాయక విప్లవంలో ప్రతిఘటన పోరాట సిద్ధాంతాన్ని రూపొందించిన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. గురువారం పలాస సూది కొండ న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం చేసిన నాయకుడని కొనియాడారు. జాతీయ ఉద్యమ కాలము నుండి దేశభక్తి కలిగిన పుల్లారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో స్వయంగా తుపాకి భుజాన వేసుకొని అడవిలోకి వెళ్లి ఉద్యమం నిర్మించి చూపారని, ఆయన నిబద్ధతగల విప్లవకారుడన్నారు. అడవి ఉద్యమాన్ని ప్రజాసంఘాల్ని సమన్వయం చేసి ప్రజా ఉద్యమాల్ని తీవ్రతరం చేయడం ద్వారానే ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఆదివాసీలు, పేదలు, రైతులు, దళితులు ,కూలీల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కేంద్రంలో మతోన్మాద మోడీ పాలన కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల దగ్గర పడుతున్న వేళ కులాలు,మతాల మధ్య మారణ హెూమాన్ని రగిలించే ప్రయత్నంలో మతోన్మాద శక్తులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులమత ప్రాంతీయ బేధాలు లేని నూతన సమాజ ఆవిష్కరణ కోసం పోరాడిన అమరుల ఆశయాల పతాకాన్ని భుజస్కందాల పైన మోసుకుపోవాల్సిన అవసరం ఉందని ఇదే మనం అమరవీరులకు ఇచ్చిన నిజమైన నివాళి అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు వంకల పాపయ్య అధ్యక్షతన జరిగిన సభలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వినోద్, అరుణోదయ జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సవర సోమేశ్వరరావు, టి.సరసమ్మ, పి.షణ్ముఖరావు, ఐఎఫ్‌టియు నాయకులు పాల్గొన్నారు.

పాలకులకు కరువు కనిపించకపోవడం దారుణం

మందస టీడీపీ అధ్యక్షులు బావన దుర్యోదన

విశాలాంధ్ర-పలాస : అరుగాలం రైతులు కష్టించి పండిస్తున్న వరిపంట కళ్లేదుటే నాశమవుతుంటే అటు పాలకులు గాని, ఇటు అధికారులు గాని పట్టించుకోకపోవడం దారుణమని మందస తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బావన దుర్యోదన అన్నారు. గురువారం మండలం హరిపురం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్షాలు లేక రైతులు అల్లాడుతుంటే స్థానిక మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కరువు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కరువు కళ్లేదుటే కనిపిస్తున్న రైతుల ఇబ్బందులు గమనించకుండా సామాజిక బస్సు యాత్రల పేరుతో ఈ ప్రాంతానికి వచ్చిన మంత్రులు ఏం సాధించారో రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పాలనలో అప్పటి శాసనసభ్యులు గౌతు శివాజీ ఈ ప్రాంతానికి సాగునీటి వనరులు కోసం కళింగదళ్, డబారుసింగ్ వంటి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారని, అలాగే 1999లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దామోదర్‌సాగర్ ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు. అయినప్పటికీ కనీస వర్షపాతం లేక ప్రాజెక్టుల్లో నీరు లేకుండా వెలవెలబోతున్నాయని, ఈ ఏడాది ఖరీఫ్ కాలంలో విత్తనాలు వేసిన నాటి నుంచి వర్షాలు లేక రైతులు అవస్థలు పడుతున్నా సాగు చేసిన భూములను వదులుకోలేక డబ్బులు వ్యయం చేసి నీటి యంత్రాల సహాయంతో కొన్ని గ్రామాలకు చెందిన రైతులు సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతులు అన్ని పెట్టుబడులు పెట్టి పంట చేతికి అందేసరికి నీరు లేక దిగాలు పడుతున్నారని, అది వైసీపీ నాయకులకు కనిపించకపోవడం దారుణమని వాపోయారు. జిల్లా మొత్తం కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని, గతంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు తెలుగుదేశం పాలనలో పంట నష్టపరిహారం కింద బీమా మరి, ఇన్‌పుట్ సబ్సిడీలు రైతులకు అందజేశారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేదన్నారు. మందస మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టి.భాస్కరరావు, బమ్మిడి కర్రెయ్య, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, నవీన్‌కుమార్, తిరుపతి, తాతారావు, కె.వెంకటరావు, శీర్ల క్రిష్ణారావు, బి.వెంకటరావు, దేబాసిస్ పండా, మంగళ పాత్రో, బొడ్డు తిరుపతి, జి.హరీష్, టి.వేణులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ జాబితాపై సమీక్ష

విశాలాంధ్ర-ఆముదాలవలస: ముసాయిదా ఓటర్ జాబితా పై గురువారం రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆముదాలవలస తహసిల్దార్ కార్యాలయం నందు ఆర్డిఓ సిహెచ్ రంగయ్య సమీక్ష నిర్వహించారు. ముసాయిదా ఓటర్ జాబితాను 27వ తేదీన అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ప్రచురించ నున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఎటువంటి తప్పు ఒప్పులు ఉన్న డిసెంబర్ 9వ తేదీలోగా సవరణ చేసుకు నేందుకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అందులో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ డే ను 04, 05 తేదీన నిర్వహించారు. తిరిగి డిసెంబర్ రెండు మూడు తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించనున్నట్లు వివరించారు. ముసాయిదా ఓటర్ జాబిత ను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు కానీ అర్హత గల వారు ఓటరు గా నమోదు చేయించాలని, ప్రముఖుల ఓటు వున్నది లేనిది పరిశీలన చేయమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరియు తహశీల్దారు కు ఆర్డిఓ సూచనలు జారీచేశారు. జీరో డోర్ నెంబరు లేకుండా బిఎల్ఓలకు తగు సూచనలు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు సూచనలు జారీ చేశారు. ఇక ఈ సమీక్షలో అన్ని రిజిస్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సోంపేట-1 సచివాలయం పరిధిలో 'జగనే ఎందుకు కావాలంటే...'

విశాలాంధ్ర-సోంపేట : మండలంలోని సోంపేట 1 గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ప్రచార కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించిన సేవలు, సంక్షేమం, అభివృద్ధిని డిస్‌ప్లే బోర్డులో వివరిస్తూ చరిత్ర పుటలు ఎరుగని విప్లవాత్మక పాలనతో నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ కార్యక్రమం వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిపాలన సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ తెలిసేలా చేయాలని అన్నారు. సచివాలయ పరిధిలోని ప్రతి ఒక్కరినీ భాగస్వాములను ఈ కార్యక్రమంలో చేసేలా చూడాలని, ఆ తర్వాత రోజు నుంచి వలంటీర్లు వారి పరిధిలో రోజుకు 15 ఇళ్లు చొప్పున సందర్శించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక కొత్తగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పడంతో పాటు ఆయా కుటుంబాలకు ఎలాంటి లబ్ది చేకూరింది? ఆ గ్రామానికి ఎంత మేలు జరిగింది? అనే వివరాలను సమగ్రంగా వెల్లడించారు. ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలో ఐదు రోజుల పాటు, వార్డు సచివాలయం పరిధిలో దాదాపు ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఎఎంసి చైర్మన్ బతకల మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, సర్పంచ్ నగిరి ప్రభావతి, మల్లా వెంకటరమణ, కొంచాడ నెహ్రూ, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు సమస్యలు తెలుసుకొనేందుకే పల్లెనిద్ర : దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న బాధలను, పరిస్థితులను స్వయంగా పరిశీలించి, అక్కడ సమస్యలను గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించడానికే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. అమె గురువారం కోటబొమ్మాళి మేజరు పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు అద్వర్యంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుండే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మరో వనూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పల్లెనిద్ర ద్వారా గుర్తించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించటం జరుగుతుందని మండల స్థాయి నాయకుడు రాత్రి ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమె సూచించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని పల్లెనిద్రచేశారు. అంతకుముందు స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు, రాష్ట్ర కళింగకార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరాజు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావుతో పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, జేఎస్‌సీ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రాంతం పంట పొలాలను తెదేపా నాయకులు పరిశీలన

రైతుల అర్ధనాధలు ముఖ్యమంత్రికి పట్టవా

విశాలాంధ్ర-టెక్కలి: ఆరు నెలల్లో వచ్చేది చంద్రబాబు ప్రభుత్వం అని నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం చేస్తుందని. కరువు ప్రాంతం పంట పొలాలను పరిశీలించి కరువు మండలాలను గుర్తించి ప్రభుత్వ అధికారం చేపట్టిన వెంటనే నష్టపోయిన ప్రతి రైతుకి నష్ట పరిహారం అందిస్తామని తెదేపా నాయకులు తెలియజేశారు. స్థానిక శాసనస భ్యులు, టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బగాది శేషగిరి ఆధ్వర్యంలో గురువారం టెక్కలి మండలం బూరగాం, ముఖలింగాపురం, నర్సింగపల్లి, లింగాల వలస, పెద్దసాన, పరశురాంపురం, తదితర పంచా యతీల్లో ఎండిపోయిన వరి పంట పొలాలు తెదేపా నాయకుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన నాలుగైదు నెలలుగా వర్షాలు లేక, సాగునీరు అందించక టెక్కలి మండల రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి రైతుల అర్ధనాధలు పట్టట్లేదా, రైతుల ప్రభుత్వం, పేదల ప్రభుత్వం అని వేదికలపై భజనలు చేయడం తప్ప నిజంగా రైతులకు పేదలకు ఒరిగేది లేదని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వంలో వ్యవసాయం చేస్తూ నష్టపోయిన ప్రతి రైతుకు మంత్రి హెూదాలో నేటి శాసనసభ్యులు మాజీ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు నష్టపరిహారం ఇప్పించారని, ఈ ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తించకుండా పంట నష్టం అంచనాలు వేయకుండా రైతు నడ్డి విరుస్తోందని అన్నారు. రైతు కి ఎంత నష్ట పరిహారం ఇచ్చినా తక్కువేనని ఆలోచనతో నర్సంపల్లి పంచాయతీలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రైతుల కు సాగునీరు అందించే విధంగా గత ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అయితే ఆ ఎత్తిపోతల పథకం నిర్వహణ చేపట్టలేని ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. వచ్చేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మని, నష్టపోయిన ప్రతి రైతుని గుర్తించి తగిన విధంగా నష్టపరిహారం మంత్రి హెూదా లో అచ్చెన్నాయుడు ఇప్పిస్తారని వారు రైతులకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం,పోలాకి షణ్ముఖ్ రావు,ఇప్పిలి జగదీష్, గుజ్జురు సత్యనారాయణ,దారపు పాపారావు, గండేటి భీమారావు, కెల్లి శ్రీరాములు, దల్లి ప్రసాద్ రెడ్డి, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు మళ్లీ జగనే సీఎం కావాలి

- జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక గ్రామ సచివాలయ కేంద్రం-1 లో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచారం బోర్డును జిల్లా పరిషత్ చైర్మన్ విజయ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతమందికి, ఎంతమేర లబ్ధి జరిగిందో సంక్షేమ సమాచార బోర్డులో ఉన్న గత నాలుగున్నర ఏళ్ల కాలంలో కవిటి సచివాలయం-1 పరిధిలో డి బి టి, నాన్ డిబిటి క్రింద 26,63,44,424 కోట్ల రూపాయలు మరియు అభివృద్ధి కార్యక్రమంలకు, 5,00,76,621 కోట్ల రూపాయలు మొత్తం 31,64,21,405 కోట్ల రూపాయిలు పంపిణీ జరిగింది. వాటి వివరాలను వెల్లడించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. టిడిపి నిర్వహిస్తున్న అబద్దపు ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని కోరారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి 2024లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని కోరారు. అనంతరం సచివాలయం నుండి ర్యాలీగా వెళ్లి మూడు రోడ్ల కొడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,సీడప్ చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి,కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఇచ్చాపురం,కవిటి పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజ్ సాహు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, మండల జెసిఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్,ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, బిజీ పుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్,పీఎం తిలక్, దువ్వు కృష్ణ రెడ్డి, ఎంపీడీవో పి.సూర్య నారాయణ రెడ్డి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, ఈవో వీరభద్ర స్వామి, సచివాలయా సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వాలంటరీలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టం ముందు పౌరులంతా సమానమే

- న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం
- జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర-శ్రీకాకుళం: చట్టం ముందు పౌరులందరూ సమానమేనని, పేదరికంతో న్యాయ సహాయం పొందలేని వారు న్యాయ సేవాధికార సంస్థ సేవలు వినియోగించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం న్యాయ సేవ సదన్ లో గురువారం నిర్వహించిన లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ సేవలు చాలా విలువైనవని, పరిష్కారమే దొరకదనుకున్న ఎన్నో సమస్యలు పరిష్కారమైన దాఖలాలు ఉన్నాయని వివరించారు. న్యాయ సేవలకే పరిమితం కాకుండా ఉచిత వైద్య క్యాంపులు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంకిత భావంతో పనిచేయడం మిగిలిన వారికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 53 మెగా లోక్ అదాలత్ లు నిర్వహించామని, 33,498 పెండింగ్ కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. జిల్లాలో 653 లీగల్ లిటరసీ క్యాంపులు నిర్వహించామని, 18 చోట్ల వైద్య శిబిరాలు, బ్రదర్ హుడ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లాంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అదనపు న్యాయమూర్తులు కే.శ్రీదేవి, పి.భాస్కరరావు, ఎస్.మహేంద్ర ఫణి కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అనురాధ, మేజిస్ట్రేట్ శ్రీవిద్య, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిప్పే స్వామి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మెట్ట మల్లేశ్వర రావు, లోక్ అదాలత్ చైర్మన్ జ్ఞాన సువర్ణ రాజు, సాంఘిక సంస్కర్త మంత్రి వెంకటస్వామి ఎంపీ ఆర్ లా కాలేజీ ప్రిన్సిపల్ కే మోషే, సీనియర్ లాయర్ గేదెల ఇందిరా ప్రసాద్, ఎంపీఆర్ లా కాలేజీ విద్యార్థులు, ఎచ్చెర్ల అంబేద్కర్ యూనివర్సిటీ లోని లా విద్యార్థులు పెద్ద సంఖ్యలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బెహరా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగ పిల్లలకు స్నాక్స్ వితరణ

- మానసికంగా బాధపడుతున్న పిల్లలకు సేవ చేయటం గొప్ప వరం
- శ్రీకాకుళం ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్థానిక సంతోషిమాత గుడి దారిలో గల బెహరా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగ పిల్లలకు గురువారం ఉదయం శ్రీకాకుళం ఎస్ఐ మొజ్జాడ. ప్రవల్లిక చేతుల మీదుగా సుమారు ఎనభై మంది పిల్లలకు గంగా ప్రియదర్శిని సహకారముతో స్నాక్స్ ని అందించారు. ఈ సందర్భంగా ప్రవల్లిక మాట్లాడుతూ సేవ చేయాలనుకోవడం మహావరమని మానసిక వికలాంగ పిల్లలకు గురువారం అల్పాహారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంనికి చెందిన గంగా ప్రియ దర్శిని సేవలో ఉంటూ ఈరోజు శ్రీకాకుళం ఎచ్చెర్ల పీహెచ్సీలో అసిస్టెంట్ సర్జన్గా రావడం ఆనందంగా ఉందనీ, వచ్చిన మొదటి రోజే సేవా కార్యక్రమంలో పాల్గొనడం హర్షినియమన్నారు. భవిష్యత్తులో అటు వృత్తిరీత్యా రోగులకు అండగా నిలుస్తూ ఇటు సేవా కార్యక్రమంలో నిత్యం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెహరా మనోవికాస కేంద్ర నిర్వాహకురాలు శ్యామలాదేవి, సభ్యులు, మదర్స్ లవ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుప్రజ రౌత్, ఐవిఆర్ హర్ష, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పొడుగు చరణ్, జిల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాడ సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తే జగనన్న : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం : ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి బాటలో నడవాలంటే సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని మళ్ళీ మళ్ళీ ఎల్లప్పుడూ ముఖ్యమంత్రిగా ఉండే విధంగా మన మందరం కోరుకుంటున్నామని పాతపట్నం నియోజక వర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం హిరమండలం 1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం గ్రామ వాలంటీర్లు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శాంతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులు లబ్ది పొందిన బోర్డు ను పరిశీలించి వైస్సార్సీపీ జెండా ను అవరణం ఎగురవేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడు చూ ఇంకా సంక్షేమ ఫలాలు అందని లబ్ధిదారులవివరాలు ను గ్రామ వాలంటీర్లు గృహ సారధులు, సచివాలయ కన్వీనర్ లు అంద జేయాలని అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అంద జేయాలని, రాష్ట్రాన్ని ఇంత లా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి ఉన్నారంటే మన సీఎం జగనన్నే నని కొనియాడారు. ఈ సందర్భంగా జై రెడ్డి శాంతి నాయకత్వం వర్ధిల్లాలని ప్రజలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జె సి ఎస్ మండలకన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్, ఎంపీటీసీ బెవర గంగాధర్, సర్పంచ్ దేవుదళ సుందరమ్మ పోలయ్య, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, నక్క ఆనంద్ రావు, పొట్నూరు సింహ చలం, ఉవ సర్పంచ్ ప్రతినిధి కలమట పాల్గుణ రావు, ఎమ్ఎల్ఓ సిహెచ్ రాజా, ఈఓపిఆర్డీ ఎస్ వెంకటేశ్వర్లరావు, ఎంపీడీఓ బి శైలజ, ఈఓ ఏ నర్సింగ్ రావు, గ్రామ వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాతపట్నం : జిల్లా పాతపట్నం మండల కేంద్రంలోని పాతపట్నం-1 గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే. కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించి ఈ పథకాలను ప్రజలకు అర్ధం అయ్యేలా వివరించాలని వాలంటీర్ లకు, సచివాలయం సిబ్బందికి, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. మరలా జగన్ మోహన్ రెడ్డి గెలుపొందెలా కృషి చేయాలని కోరారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయంతి ప్రసాద్, ఈఓపిఆర్డి కృష్ణారావు, ఈవో కూర్మారావు, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎరుకల వెంకటరమణ,ఏఎంసీ చైర్మన్ కే అర్జున్ రావు,ఏఎంసి వైస్ చైర్మన్ ఎం తాతయ్య మాస్టారు, ఎంపీపీ దొర సావిత్రమ్మ, మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్ జేపీసీ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, మోడల్ స్కూల్ చైర్మన్ పి ధనుంజయ, ఎంపీటీసీ డి జోగారావు, సర్పంచులు సిహెచ్ తిరుపతిరావు (గాంధీ), డి చెన్నారావు, సర్పంచ్ ప్రతినిధులు శిర్ల జోగారావు, తూలుగు ప్రవీణ్, సవిరిగాన శ్రీనివాసరావు, డి పురుషోత్తం, వైఎస్ఆర్సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆత్మన్యూనతా భావాలు విడనాడాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : భారతీయ సమాజంలో స్త్రీలు ప్రాధాన్యత కల్గిన పాత్ర ఉందని, రాజ్యాంగం ద్వారా రూపొందించబడ్డ చట్టాల్లో కూడా స్త్రీలకు ప్రాధాన్యత ఇచ్చి రక్షణ అవకాశాలు కల్పించడం జరిగిందని స్థానిక మండల న్యాయసేవా సంఘం చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి పి. పరేష్‌కుమార్ అన్నారు. జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్ణభారతి విద్యా సంస్థల కోఆర్డినేటర్ చాట్ల నీలిమ స్వాగతోపన్యాసంతో ప్రారంభమై పాఠశాల చైర్మన్ తులసీదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న బాలికలను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతు స్త్రీలు, బాలికలు ఎందులోను తక్కువ కాదనేది వాస్తవమని, అటువంటి శక్తి కల్గిన వారు తాము మగవాళ్ళతో సమానం అంటూ ప్రస్తావించి తమను తాము తక్కువ చేసుకోవాల్సిన అవసరం లేదని, అత్మన్యూనతా భావాన్ని విడనాడాలని అన్నారు. సోషల్ మీడియ ద్వారా అనైతిక కార్యకలాపాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, సోషల్ మీడియాను వినియోగించే క్రమంలో బాలికలు, మహిళలు జాగురుకతతో వ్యవహరించాలని, ఆన్‌లైన్ మార్కెటింగ్, యాప్‌ల వినియోగం, ఫోటోల షేరింగ్ అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళలు, బాలికల పట్ల దాడులు జరిగి, మనోభావాలు దెబ్బతీసే సంఘటనలు ఎదురైనప్పుడు కుటుంభ సభ్యులకు తెలిపి ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. అన్ని చట్టాలకు మూలమైన రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డ ప్రాథమిక హక్కులు, బాధ్యతల గూర్చి పూర్తి స్థాయిలో విద్యార్థి దశలోనే తెలుసుకోవడం ద్వారా సమాజంలో ఎదురయ్యే చాలా సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు. అవసరమైనప్పుడు మండల న్యాయసేవా సంస్థ సహాయాన్ని పొందాలని కోరారు. న్యాయపరమైన అంశాలపై ప్రసంగించిన విద్యార్థినులకు న్యాయసేవా సంఘం బుక్‌లెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్స్ నాగరాజ్ పాత్రో, ఎస్వీఎస్ రంగారావు, మురళి బెహరా, యువసూర్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం. రాంబాబు, దక్కత క్రిష్ణమూర్తి, గిన్ని సీతయ్య, పాఠశాల ప్రిన్సిపల్ గౌరీ శంకర్, జూనియర్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ జయప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి జనసేన పార్టీ ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-పోలాకి : గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతున్న గుప్పుడి పేట గ్రామస్తుడు సిరిగిరి కొండయ్యకు జనసేన మండల పార్టీ ఆర్థిక సహాయం అందించింది .మండలంలో గల గుప్పుడిపేట జన సైనికులు అండతో శిరిగిడి కొండయ్య బాధిత కుటుంబ సభ్యురాలకు జన సైనికులు, వీర మహిళలు సంయుక్త కలయికగా 20వేల రూపాయలు సహృదయులు ద్వారా వసూలుచేసి అందించునట్లు పార్టీ మండల అధ్యక్షులు నందుపల్లి దండసి తెలిపారు.కార్యక్రమం లో కదిరి రాజయ్య బుడగట్ల తవితయ్య మంకు సింహాచలం దుర్గారావు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో సీఆర్పీ మృతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెలగాం క్లస్టర్ పరిధి సిఆర్పిగా పనిచేస్తున్న జీరు జయరాం (49) కిడ్నీ వ్యాధితో మంగళవారం రాత్రి మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి, తోటి సిఆర్పిలు జయరాం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ముందుగ జయరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం పనిచేసే జయరాం మృతి తమ కలిచి వేసిందన్నారు. అనంతరం సిఆర్పి యూనియన్ తరుపున 15 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందజేశారు. జయరాంకు భార్య డిల్లేశ్వరి,కుమారుడు వాసు,కుమార్తె పవిత్ర ఉన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగం గ్రామంలో రూ.40 లక్షల నిధులతో చేపట్టిన నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవానికి గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్, సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ మరియు జలుమూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎఫ్‌సి గొడౌన్ తనిఖీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న ఎఫ్ సి గుడౌన్ ను రాష్ట్ర ఫుడ్ కమీషన్ కమిటీ సభ్యులు బి. కాంతారావు తనిఖీ నిర్వహించారు. గురువారం నాడు ముందుగా పాతపట్నం మండలంలోని జీసీసీ డిపోను పరిశీలించగా సుమారు 23 బస్తాలు వరకు తక్కువ ఉండడంతో సంబంధిత డిపో వారిని ఆర్ఓ లు సైతం లేకపోవడంతో ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో గుడౌన్ నుండి తమకు స్టాక్ రాకపోవడంతో పాటు ఆర్ఓ కుడా ఇవ్వలేదని బదులిచ్చారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ఎంఎల్ఎస్ పాయింట్ ను గురువారం సాయంత్రం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ క్రమంలో రికార్డుల ప్రాప్తికి 29 బస్తాలను గుర్తించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా అదనంగా 6 బస్తాలుండడంతో గుడౌన్ లో అవకతవకలు జరుగుతున్నాయని వీటిని జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కు నివేదిక అందజేస్తామన్నారు. అంతేకాకుండా రెవెన్యూ అధికారులతో మరల విచారణ చేయనున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఆర్ ఓ లు ఎందుకు డిపోలకు ఇవ్వడం లేదని, సరుకులతో పాటు తప్పక ఇవ్వాలన్నారు. ఈ ఆకస్మిక సందర్శనలో ఆయనతో పాటు అసిస్టెంట్ కమీషన్ సభ్యులు విశ్వేశ్వర్ రావు, ఇన్స్పెక్టర్ రాజా రమేష్, జిల్లా సివిల్ సప్లై ఏమ్ దామోదర్ రావు, తహశీల్దారు సరోజిని, సిఎస్ డీటీ భీమారావు, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘీక సంక్షేమ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, త్రినాధరావు, సూర్యప్రభ తదితరులున్నారు.

సంక్షేమాన్ని అందించే జగనే రావాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : చరిత్ర పుటలు ఎరుగని విప్లవాత్మక పాలనతో నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును ప్రజలు స్వాగతిస్తున్నారని వై.సి.పి నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి , ఎమ్పీపి బోర పుష్ప, సర్పంచ్ ఆశి సులోచన తదితరులు అన్నారు. గురువారం లొద్దపుట్టి, మున్సిపాలిటీలో 16,17వార్డుల సచివాలయాల పరిధిలో "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే" ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ జెండాలను రోడ్లపై ఏర్పాటు చేసిన దిమ్మల వద్ద ఎగురవేసారు. పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించిన సేవలు, సంక్షేమం, అభివృద్ధిని డిస్ప్లే బోర్డుల్లో వివరిస్తూ పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ తెలిజేసేలా చెయ్యాలని పార్టీ నాయకులకు సూచించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం వచ్చాక కొత్తగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పేదలకు లబ్ధి చేకూరి, ఎంతో మేలు జరిగిందని అటువంటి సంక్షేమాన్ని అందించే జగనే మరోసారి పాలన సాగించేందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర వైస్ ఎమ్పీపీలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయిక్, పాతిర్ల రాజశేఖర్, ఆశి పురుషోత్తం, కారంగి మోహన్ రావు, దక్కత నూకయ్య, వీఆర్వో ఉప్పాడ రాజు, పిట్ట ఆనంద్, రంపత్ని చిట్టిబాబు, ఆయా ప్రాంత కౌన్సిలర్లు, వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గురువారం నగరంలోని 46,48, 49 డివిజన్‌లలో రూ.58 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకురావటంతో పాటు నూతన పనులను శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా రోడ్లు, సీసీ కాలువలు, కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా 49వ డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణులు మాట్లాడుతూ గత పాలకులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం నటిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయి పర్యటనల్లో గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల ఆలోచలనలకు తగిన విధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిలను 2024 ఎన్నికల్లో మరో మారు గెలిపించుకుని మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయనగరం కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, పార్టీ నాయకులు కనుగుల రాజా, బొద్దూరు లక్ష్మణరావు, తమ్ము తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అందిస్తూ, అవినీతి రహితంగా పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పునరుద్ఘాటించారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని 1వ డివిజన్లోని సచివాలయం ప్రాంతంలో ప్రారంభించారు. ముందుగా డివిజన్ పరిధిలో లబ్ధిదారులకు ఇంతవరకు అందిన ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే వివరించే బుక్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తూ సుపరిపాలనను కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలు, అవినీతి రహితంగా అందుతున్నాయని, అందుకే ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్ళగలుగుతున్నామని అన్నారు. ఒకటో డివిజన్‌కు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 11 కోట్ల 35 లక్షల 66 వేల 898 రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ అయిందని అన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తుంటే, స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ యాదవ్ ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వైసిపి నగర అధ్యక్షుడు ఆసపు వేణు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జోనల్ ఇన్చార్జ్ ముచ్చు శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్ పర్సన్ లంక వరలక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.